క్లుప్తంగా

మానవ అక్రమ రవాణా అరికడదాం



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం నర్సింహ

కొందుర్గు: మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఐకేపీ ఏపీఎం నర్సింహ సూచించారు. శుక్రవారం ఐకేపీ భవనంలో వీఓఏలు, గ్రామ మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి ఉద్యోగం ఇప్పిస్తామనే మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో సీసీలు రమేష్, దేవయ్య, స్వర్ణలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చేవెళ్లవాసులు

చేవెళ్ల: సీపీఐకి అనుబంధ సంఘమైన రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చేవెళ్లకు చెందిన ఎం.సుధాకర్‌గౌడ్, బి.సుభాన్‌రెడ్డిలను ఎంపిక య్యారు. చేవెళ్లలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర రైతు సంఘం మూడో మహాసభలలో జిల్లా నుంచి తమకు అవకాశం వచ్చిందని చెప్పారు. తమపై నమ్మకంతో అప్పగించిన పదవులకు న్యాయం చేస్తామని చెప్పారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సుధాకర్‌గౌడ్, సుభాన్‌రెడ్డిలను మండలంలోని సీపీఐ నాయకులు అభినందించారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి



ఎన్నిక పత్రం అందుకుంటున్న మధుసూదన్‌రెడ్డి

మొయినాబాద్: రాజేంద్రనగర్ మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని రెడ్డిపల్లికి చెందిన మామిడి మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మిగిలిన పోస్టులకు ఎన్నికలు జరగగా అధ్యక్షుడిగా కాసోజు యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్వర్‌చారి, మహిళా కార్యదర్శిగా అనిత, కోశాధికారిగా లక్ష్మయ్య, లైబ్రేరియన్‌గా అమృత్‌రెడ్డి, క్రీడా కార్యదర్శిగా కిరణ్, కార్యవర్గ సభ్యులుగా భగీందర్‌సింగ్, యశ్వంత్, మహేందర్‌రెడ్డి, రాజు, రమేష్ గెలుపొందారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మధుసూదన్‌రెడ్డికి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం



రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

మొయినాబాద్‌రూరల్: పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలో హైదరాబాద్‌లోని ఏవీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వేసవి ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నక్కలపల్లి నుంచి హైదరాబాద్, నక్కలపల్లి నుంచి శంషాబాద్ వెళ్లే రహదారులపై ఉన్నపిచ్చి మొక్కలను తొలగించారు. ప్రోగ్రాం అధికారి అంజయ్య మాట్లాడుతూ.. జాతీయ కార్యక్రమాల్లో భాగంగా గ్రామస్తులు విద్యార్థులకు ఎంతో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అంజయ్యగౌడ్, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

కడ్తాల్: మండల కేంద్రంలో కొప్పు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం.. ఆమె మనవడు, యువ నాయకుడు కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని.. కృష్ణ తల్లిదండ్రులు లింగయ్య– వసంతలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సమాజ సేవకు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. వేసవి నేపథ్యంలో దాహ తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం దాత కృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

మండే ఎండ.. షేడ్ నెట్ అండ



ఏట్లఎర్రవల్లి గ్రామంలో నర్సరీలో ఏర్పాటు చేసిన షేడ్ నెట్

నర్సరీల్లో చలువ పందిళ్లు
- వేసవిలో మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు
- నిత్యం పర్యవేక్షిస్తున్న అధికారులు

షాబాద్: ఎండలు మండుతున్నాయి. వనమహోత్సవంలో భాగంగా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే చలువ పందిళ్లు(షేడ్ నెట్లు) వేశారు. తద్వారా ఎండ తీవ్రత పూర్తిగా తగ్గి మొక్కలకు కావాల్సిన సూర్యరశ్మి తగిలి ఏపుగా పెరుగుతాయి. ప్రస్తుతం వడగాలులు వీస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఈ పర్యవేక్షణ బాధ్యతలు పంచాయతీలకే అప్పగించారు. నర్సరీలలో పెంచే మొక్కలు ఇళ్లు, రహదారుల పక్కన, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నాటేందుకు అధికారులు ప్రణాళికలను సైతం రూపొందించారు. మండలంలో 41 గ్రామ పంచాయతీల్లో నర్సరీలు ఏర్పాటు చేశారు. ఒక్కో నర్సరీలో 10వేల చొప్పున 4లక్షల 10వేల మొక్కలు పెంచుతున్నారు. ఈ మొక్కలను వర్షాకాలంలో నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

కార్యదర్శులకు బాధ్యతలు

నర్సరీల నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో కార్యదర్శులకు అప్పగించారు. ప్రతి నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఉపాధిహామీ కూలీలతో రోజు నీటిని పట్టించి మొక్కలు ఎండిపోకుండా చూస్తున్నారు. నర్సరీల నిర్వహణపై నిత్యం మండల స్థాయి అధికారులు సమీక్షిస్తున్నారు.



నర్సరీ పరిశీలిస్తున్న అధికారులు

షెడ్లు ఏర్పాటు చేశాం



ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నాం. అవి ఎండిపోకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో గ్రీన్‌నెట్ షెడ్‌లు ఏర్పాటు చేశాం. మొక్కలు నాటే కార్యక్రమం నాటికి పెంచి అందుబాటులోకి తీసుకువస్తాం.
– వీరాసింగ్, ఏపీఓ, షాబాద్

మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ



నర్సరీల్లో పెంచుతున్న మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో నర్సరీల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. నర్సరీల్లో పెంచే ప్రతి మొక్కనూ కాపాడుతున్నాం.
– అపర్ణ, ఎంపీడీఓ, షాబాద్

వక్ఫ్ బిల్లు సవరణపై నిరసన



షాద్‌నగర్: ఆందోళన వ్యక్తం చేస్తున్న ముస్లిం నాయకులు

షాద్‌నగర్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ముస్లిం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు పట్టణంలో ముస్లింలు నమాజ్‌ల అనంతరం మజీదుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తుందని, వక్ఫ్ బిల్లును సవరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు హఫీజ్ అన్వర్, అలీం షాకీబ్, హాజీ, ఫయాజ్, నయూం, ఇర్ఫాన్, యూసుఫ్, అసీఫ్‌గోరి, పర్వేజ్, షాకీర్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లును ఉప సంహరించుకోవాలి

కొందుర్గు: వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ జగదీశ్వర్‌కు మండల ముస్లిం మైనార్టీలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ తప్పుడు ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి



న్యాయవాది భగవాన్‌శ్రీఅనంతవిష్ణును సన్మానిస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు

షాద్‌నగర్: ప్రతిఒక్కరూ తమకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సుప్రీంకోర్టు న్యాయవాది భగవాన్ శ్రీఅనంతవిష్ణు అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలే ఆధ్వర్యంలో రాజ్యాంగం హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని విద్యలో రాణిస్తూనే సమాజంపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటుగా సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం న్యాయవాదిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్రజన, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అఫ్రోజహాన్, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ఆడపిల్లల కుటుంబాలకు చేయూత

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: ప్రభుత్వం ఆడపిల్లలు ఉన్న కుటుంబాలకు అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని 81 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 62 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లలు ఉన్న కుటుంబాలు భయపడకుండా ఉండాలని, వారికి చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం పేద ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, నాయకులు వసంతం, వీరేందర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, పాండు, జనార్దన్, వెంకటేశ్, రాంచంద్రయ్యగౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

మొయినాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 64 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 31 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ మహేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, తహసీల్దార్ గౌతమ్‌కుమార్, ఎంపీడీఓ సంధ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం



కళాకారులను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

షాద్‌నగర్: కోదాడలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళా ప్రదర్శనలో షాద్‌నగర్ కళాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కళాకారులు శ్రీనివాస్‌రెడ్డి, చెన్నయ్య, నర్సింలుగౌడ్, మాణిక్యం, సత్యనారాయణలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ... తెలుగు సంస్కృతి, కళలను పరిరక్షించడంలో కళాకారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పద్యాలు, సాహిత్య స్ఫూర్తిని ప్రజలలో నింపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీవాణి సాంస్కృతిక కళాబంధువు బండారిరమేష్, విశ్రాంత ఉద్యోగులు జగదీశ్వర్, స్వరాజ్‌బాబు, గోపాల్‌రావు, శంకర్, గోపాలస్వామి, రాధాకిషన్‌రావు, గిరిజ, శంకర్, లక్ష్మీనర్సింహారావు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరాజు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం మరమ్మతులకు తోడ్పాటు



విద్యార్థులతో మాజీ కౌన్సిలర్ లావణ్య, సింగాపూర్‌వాసులు

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలోని సింగాపూర్‌లో అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. సమస్యను టీచర్లు, స్థానికులు 10వ వార్డు మాజీ కౌన్సిలర్ లావణ్య దృష్టికి తీసుకొని వెళ్లగా.. ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం మరమ్మతుల కోసం సుమారు రూ.లక్ష వెచ్చించి, బాగు చేయించారు. శుక్రవారం వార్డు ప్రజలతో కలిసి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ.. సింగాపూర్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటానని చెప్పారు. శ్రీనివాస్‌రెడ్డి, పాపిరెడ్డి, సీహెచ్ కృష్ణ, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్ల తైబజార్ వేలం

రూ.11.20లక్షలకు దక్కించుకున్న శ్రీనివాస్



శ్రీనివాస్‌కు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ప్రత్యేకాధికారి, కమిషనర్

చేవెళ్ల: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తైబజారు నిర్వహణకు నిర్వహించే వేలం అత్యధికంగా పలికిందని చేవెళ్ల మున్సిపాలిటీ ప్రత్యేకాధిరి శ్రీధర్ తెలిపారు. పుర కార్యాలయంలో శుక్రవారం తైబజారు 2025–26 సంవత్సరానికి గాను కమిషనర్ పూర్ణ చందర్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఇందులో నలుగురు పోటీ పడ్డారు. రూ.11.20లక్షలకు బేగరి శ్రీనివాస్ తైబజారు దక్కించుకున్నారు. వేలంలో దక్కించుకున్న వారు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, తైబజారులో నిర్ణయించిన రేట్ల ప్రకారం వసూలు చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య రానీయొద్దు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చెక్కులు అందజేస్తున్న చేస్తున్న ఎమ్మెల్యే శంకర్



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శంకర్, నాయకులు

షాద్‌నగర్: వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను సూచించారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత ఆధ్వర్యంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండే ఎండలకు ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బోర్లకు మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సునీత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలిచిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట, నందిగామ మండలాలకు చెందిన 218 మంది లబ్ధిదారులకు రూ.2.18కోట్ల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.24లక్షల విలువైన చెక్కులను 65 మందికి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహాయాదవ్, విశాల శ్రావణ్ రెడ్డి, రాజు, హరినాథ్‌రెడ్డి, చెన్నయ్య, తిరుపతిరెడ్డి, రఘునాయక్, సుదర్శన్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణ, సీతారాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

రంజాన్ పండగను పురస్కరించుకొని ప్రభుత్వం తరఫున ముస్లింలకు శుక్రవారం రాత్రి ఘనంగా ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని ఈడెన్‌ప్లాజా ఫంక్షన్ హాల్‌లో ఆర్డీఓ సరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, విశ్వం, బస్వం, కృష్ణారెడ్డి, సయ్యద్ సాధిక్, చెన్నయ్య, మహ్మద్ ఇబ్రహీం, జమైద్‌ఖాన్, అందె మోహన్, సర్వర్‌పాషా, సయ్యద్ ముక్తదీర్ అలీ, ముక్తార్ అలీ, తదితరులు పాల్గొన్నారు.


ఈద్గాకు వెళ్లే దారి కబ్జాపై ఫిర్యాదు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మసీద్ కమిటీ సభ్యులు

షాబాద్: ఈద్గాకు వెళ్లే దారిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని షాబాద్ తహసీల్దార్ అన్వర్‌కు మసీదు కమిటీ సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని సర్వేనంబర్ 3లో గల ఈద్గాకు వెళ్లే దారిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసి ప్రీకాస్ట్ వేశారని తెలిపారు. ఈ మార్గం నుంచి ఈద్గా, నగరానికి సైతం వెళుతుంటారని చెప్పారు. దారిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో సభ్యులు ఎంఏ. మతిన్, ఏండీ అస్మత్‌పాషా, సయ్యద్ ఇబ్రహీం, జాఫర్‌బాయ్, ముర్తుజాఅలీ, మాజీద్, షఫీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక



ఇఫ్తార్ విందులో ముస్లింలు

మొయినాబాద్: ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసమని మొయినాబాద్ ఎస్ఐ ముజఫర్ అలీ అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలో మహ్మద్ ఫెరోజ్, మహ్మద్ ఇమ్రోజ్, మహ్మద్ అఫ్రోజ్ శుక్రవారం రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రజాక్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ మహాజన సభ



సమావేశంలో మాట్లాడుతున్న బక్కన్నయాదవ్

షాద్‌నగర్: రైతులు, వ్యాపారులకు రుణాలను అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా మార్చడమే ప్రాథమిక సహకార సంఘం ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో బక్కన్నయాదవ్ ఆధ్వర్యంలో మహాజనసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రుణాలతో పాటుగా వ్యవసాయేతర రుణాలను విస్తరించామన్నారు. మూడేళ్లలో రూ.3 కోట్ల వ్యాపారం ఉండగా.. ప్రస్తుతం రూ.15కోట్లకు విస్తరించిందన్నారు. ఏడాది కాలంలో 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గోదాములను నిర్మించామని చెప్పారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ పాండురంగారెడ్డి, డైరెక్టర్లు బాబునాయక్, శ్రీనివాసులు, శివరాజ్‌గౌడ్, మల్లయ్య, చెన్నకేశవులు, ఉమాదేవి, మణెమ్మ, జగదీశ్వర్, సంఘం సీఈఓ రఘునందన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో ప్రతిభ వెలికితీత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

షాబాద్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతో దోహదపడతాయని వెల్స్‌పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ కె.సురేఖ, హైతాబాద్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వసంత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హైతాబాద్ పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి తిమ్మారెడ్డిగూడ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. రెండో బహుమతి ఊరెళ్లకు ఇచ్చారు. కార్యక్రమలో వెల్స్‌పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

ఆర్‌వైవీఎస్ వినియోగించుకోండి

మొయినాబాద్‌రూరల్: నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వినియోగించుకోవాలని యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరీక్ష కేంద్రాల్లో సిబ్బంది మార్పిడి

కొందుర్గు: పదో తరగతి పరీక్షలకు సంబంధించి కొందుర్గులో చీఫ్ సూపరింటిండెంట్లతో సహా పలువురు సిబ్బందిని మార్చారు. కొందుర్గు ఏ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న గోపీనాథ్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ కృష్ణల స్థానంలో బూర్గుల హెచ్ఎం రవికుమార్, సురేందర్‌ను నియమించారు. ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహిస్తున్న నాజర్ అలీ, మంజుల, ప్రేమ్‌సాగర్‌లను తప్పించారు. కొందుర్గు 'బి' సెంటర్‌లో నాగేష్‌ను తొలగించి ఆయన స్థానంలో సుకేందర్‌రెడ్డిని నియమించారు. సొంత పాఠశాలలో పరీక్ష విధులు చేయడం సరికాదనే ఆరోపణతో ఉన్నతాధికారులు మార్పినట్లు సమాచారం.

క్లుప్తంగా

మానవ అక్రమ రవాణా అరికడదాం



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం నర్సింహ

కొందుర్గు: మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఐకేపీ ఏపీఎం నర్సింహ సూచించారు. శుక్రవారం ఐకేపీ భవనంలో వీఓఏలు, గ్రామ మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి ఉద్యోగం ఇప్పిస్తామనే మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో సీసీలు రమేష్, దేవయ్య, స్వర్ణలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చేవెళ్లవాసులు

చేవెళ్ల: సీపీఐకి అనుబంధ సంఘమైన రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చేవెళ్లకు చెందిన ఎం.సుధాకర్‌గౌడ్, బి.సుభాన్‌రెడ్డిలను ఎంపిక య్యారు. చేవెళ్లలో శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర రైతు సంఘం మూడో మహాసభలలో జిల్లా నుంచి తమకు అవకాశం వచ్చిందని చెప్పారు. తమపై నమ్మకంతో అప్పగించిన పదవులకు న్యాయం చేస్తామని చెప్పారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సుధాకర్‌గౌడ్, సుభాన్‌రెడ్డిలను మండలంలోని సీపీఐ నాయకులు అభినందించారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి



ఎన్నిక పత్రం అందుకుంటున్న మధుసూదన్‌రెడ్డి

మొయినాబాద్: రాజేంద్రనగర్ మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని రెడ్డిపల్లికి చెందిన మామిడి మధుసూదన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మిగిలిన పోస్టులకు ఎన్నికలు జరగగా అధ్యక్షుడిగా కాసోజు యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్వర్‌చారి, మహిళా కార్యదర్శిగా అనిత, కోశాధికారిగా లక్ష్మయ్య, లైబ్రేరియన్‌గా అమృత్‌రెడ్డి, క్రీడా కార్యదర్శిగా కిరణ్, కార్యవర్గ సభ్యులుగా భగీందర్‌సింగ్, యశ్వంత్, మహేందర్‌రెడ్డి, రాజు, రమేష్ గెలుపొందారు. ఏకగ్రీవంగా ఎన్నికైన మధుసూదన్‌రెడ్డికి ఎన్నిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం



రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

మొయినాబాద్‌రూరల్: పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలో హైదరాబాద్‌లోని ఏవీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వేసవి ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నక్కలపల్లి నుంచి హైదరాబాద్, నక్కలపల్లి నుంచి శంషాబాద్ వెళ్లే రహదారులపై ఉన్నపిచ్చి మొక్కలను తొలగించారు. ప్రోగ్రాం అధికారి అంజయ్య మాట్లాడుతూ.. జాతీయ కార్యక్రమాల్లో భాగంగా గ్రామస్తులు విద్యార్థులకు ఎంతో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు అంజయ్యగౌడ్, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

కడ్తాల్: మండల కేంద్రంలో కొప్పు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం.. ఆమె మనవడు, యువ నాయకుడు కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని.. కృష్ణ తల్లిదండ్రులు లింగయ్య– వసంతలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సమాజ సేవకు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. వేసవి నేపథ్యంలో దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం దాత కృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్ నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

మండే ఎండ.. షేడ్ నెట్ అండ



ఏట్లఎర్రవల్లి గ్రామంలో నర్సరీలో ఏర్పాటు చేసిన షేడ్ నెట్

నర్సరీల్లో చలువ పందిళ్లు
- వేసవిలో మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు
- నిత్యం పర్యవేక్షిస్తున్న అధికారులు

షాబాద్: ఎండలు మండుతున్నాయి. వనమహోత్సవంలో భాగంగా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే చలువ పందిళ్లు(షేడ్ నెట్లు) వేశారు. తద్వారా ఎండ తీవ్రత పూర్తిగా తగ్గి మొక్కలకు కావాల్సిన సూర్యరశ్మి తగిలి ఏపుగా పెరుగుతాయి. ప్రస్తుతం వడగాలులు వీస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఈ పర్యవేక్షణ బాధ్యతలు పంచాయతీలకే అప్పగించారు. నర్సరీలలో పెంచే మొక్కలు ఇళ్లు, రహదారుల పక్కన, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నాటేందుకు అధికారులు ప్రణాళికలను సైతం రూపొందించారు. మండలంలో 41 గ్రామ పంచాయతీల్లో నర్సరీలు ఏర్పాటు చేశారు. ఒక్కో నర్సరీలో 10వేల చొప్పున 4లక్షల 10వేల మొక్కలు పెంచుతున్నారు. ఈ మొక్కలను వర్షాకాలంలో నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

కార్యదర్శులకు బాధ్యతలు

నర్సరీల నిర్వహణ బాధ్యతలను గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో కార్యదర్శులకు అప్పగించారు. ప్రతి నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఉపాధిహామీ కూలీలతో రోజు నీటిని పట్టించి మొక్కలు ఎండిపోకుండా చూస్తున్నారు. నర్సరీల నిర్వహణపై నిత్యం మండల స్థాయి అధికారులు సమీక్షిస్తున్నారు.



నర్సరీ పరిశీలిస్తున్న అధికారులు

షెడ్లు ఏర్పాటు చేశాం



ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నాం. అవి ఎండిపోకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో గ్రీన్‌నెట్ షెడ్‌లు ఏర్పాటు చేశాం. మొక్కలు నాటే కార్యక్రమం నాటికి పెంచి అందుబాటులోకి తీసుకువస్తాం.
– వీరాసింగ్, ఏపీఓ, షాబాద్

మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ



నర్సరీల్లో పెంచుతున్న మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో నర్సరీల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేశాం. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. నర్సరీల్లో పెంచే ప్రతి మొక్కనూ కాపాడుతున్నాం.
– అపర్ణ, ఎంపీడీఓ, షాబాద్

వక్ఫ్ బిల్లు సవరణపై నిరసన



షాద్‌నగర్: ఆందోళన వ్యక్తం చేస్తున్న ముస్లిం నాయకులు

షాద్‌నగర్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ముస్లిం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు పట్టణంలో ముస్లింలు నమాజ్‌ల అనంతరం మజీదుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తుందని, వక్ఫ్ బిల్లును సవరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు హఫీజ్ అన్వర్, అలీం షాకీబ్, హాజీ, ఫయాజ్, నయీం, ఇర్ఫాన్, యూసుఫ్, అసీఫ్‌గోరి, పర్వేజ్, షాకీర్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లును ఉప సంహరించుకోవాలి

కొందుర్గు: వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ జగదీశ్వర్‌కు మండల ముస్లిం మైనార్టీలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ తప్పుడు ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి



న్యాయవాది భగవాన్‌శ్రీఅనంతవిష్ణును సన్మానిస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు

షాద్‌నగర్: ప్రతిఒక్కరూ తమకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సుప్రీంకోర్టు న్యాయవాది భగవాన్ శ్రీఅనంతవిష్ణు అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలే ఆధ్వర్యంలో రాజ్యాంగం హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని విద్యలో రాణిస్తూనే సమాజంపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటుగా సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం న్యాయవాదిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సృజన, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ అఫ్రోజహాన్, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ఆడపిల్లల కుటుంబాలకు చేయూత

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: ప్రభుత్వం ఆడపిల్లలు ఉన్న కుటుంబాలకు అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండలంలోని 81 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 62 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లలు ఉన్న కుటుంబాలు భయపడకుండా ఉండాలని, వారికి చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం పేద ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్ నాయకులు వసంతం, వీరేందర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, పాండు, జనార్దన్, వెంకటేశ్, రాంచంద్రయ్యగౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

మొయినాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 64 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 31 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ మహేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, తహసీల్దార్ గౌతమ్‌కుమార్, ఎంపీడీఓ సంధ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం



కళాకారులను సత్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

షాద్‌నగర్: కోదాడలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళా ప్రదర్శనలో షాద్‌నగర్ కళాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కళాకారులు శ్రీనివాస్‌రెడ్డి, చెన్నయ్య, నర్సింలుగౌడ్, మాణిక్యం, సత్యనారాయణలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ... తెలుగు సంస్కృతి, కళలను పరిరక్షించడంలో కళాకారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పద్యాలు, సాహిత్య స్ఫూర్తిని ప్రజలలో నింపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీవాణి సాంస్కృతిక కళాబంధువు బండారిరమేష్, విశ్రాంత ఉద్యోగులు జగదీశ్వర్, స్వరాజ్‌బాబు, గోపాల్‌రావు, శంకర్, గోపాలస్వామి, రాధాకిషన్‌రావు, గిరిజ, శంకర్, లక్ష్మీనర్సింహారావు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరాజు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం మరమ్మతులకు తోడ్పాటు



విద్యార్థులతో మాజీ కౌన్సిలర్ లావణ్య, సింగాపూర్‌వాసులు

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలోని సింగాపూర్‌లో అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. సమస్యను టీచర్లు, స్థానికులు 10వ వార్డు మాజీ కౌన్సిలర్ లావణ్య దృష్టికి తీసుకొని వెళ్లగా.. ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం మరమ్మతుల కోసం సుమారు రూ.లక్ష వెచ్చించి, బాగు చేయించారు. శుక్రవారం వార్డు ప్రజలతో కలిసి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ.. సింగాపూర్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటానని చెప్పారు. శ్రీనివాస్‌రెడ్డి, పాపిరెడ్డి, సీహెచ్ కృష్ణ, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్ల తైబజార్ వేలం

రూ.11.20లక్షలకు దక్కించుకున్న శ్రీనివాస్



శ్రీనివాస్‌కు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ప్రత్యేకాధికారి, కమిషనర్

చేవెళ్ల: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తైబజారు నిర్వహణకు నిర్వహించే వేలం అత్యధికంగా పలికిందని చేవెళ్ల మున్సిపాలిటీ ప్రత్యేకాధిరి శ్రీధర్ తెలిపారు. పుర కార్యాలయంలో శుక్రవారం తైబజారు 2025–26 సంవత్సరానికి గాను కమిషనర్ పూర్ణచందర్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఇందులో నలుగురు పోటీ పడ్డారు. రూ.11.20లక్షలకు బేగరి శ్రీనివాస్ తైబజారు దక్కించుకున్నారు. వేలంలో దక్కించుకున్న వారు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, తైబజారులో నిర్ణయించిన రేట్ల ప్రకారం వసూలు చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య రానీయొద్దు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చెక్కులు అందజేస్తున్న చేస్తున్న ఎమ్మెల్యే శంకర్



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శంకర్, నాయకులు

షాద్‌నగర్: వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను సూచించారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత ఆధ్వర్యంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండే ఎండలకు ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బోర్లకు మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సునీత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలిచిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట, నందిగామ మండలాలకు చెందిన 218 మంది లబ్ధిదారులకు రూ.2.18కోట్ల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.24లక్షల విలువైన చెక్కులను 65 మందికి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహాయాదవ్, విశాల శ్రావణ్‌రెడ్డి, రాజు, హరినాథ్‌రెడ్డి, చెన్నయ్య, తిరుపతిరెడ్డి, రఘునాయక్, సుదర్శన్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణ, సీతారాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

రంజాన్ పండగను పురస్కరించుకొని ప్రభుత్వం తరఫున ముస్లింలకు శుక్రవారం రాత్రి ఘనంగా ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని ఈడెన్‌ప్లాజా ఫంక్షన్ హాల్‌లో ఆర్‌డీఓ సరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, విశ్వం, బస్వం, కృష్ణారెడ్డి, సయ్యద్ సాధిక్, చెన్నయ్య, మహ్మద్ ఇబ్రహీం, జమైద్‌ఖాన్, అందె మోహన్, సర్వర్‌పాషా, సయ్యద్ ముక్తదీర్ అలీ, ముక్తార్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాకు వెళ్లే దారి కబ్జాపై ఫిర్యాదు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మసీద్ కమిటీ సభ్యులు

షాబాద్: ఈద్గాకు వెళ్లే దారిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని షాబాద్ తహసీల్దార్ అన్వర్‌కు మసీదు కమిటీ సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని సర్వేనంబర్ 3లో గల ఈద్గాకు వెళ్లే దారిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసి ప్రీకాస్ట్ వేశారని తెలిపారు. ఈ మార్గం నుంచి ఈద్గా, నగరానికి సైతం వెళుతుంటారని చెప్పారు. దారిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో సభ్యులు ఎంఏ. మతిన్, ఎండీ అస్మత్‌పాషా, సయ్యద్ ఇబ్రహీం, జాఫర్‌బాయ్, ముర్తుజాఅలీ, మాజీద్, షఫీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక



ఇఫ్తార్ విందులో ముస్లింలు

మొయినాబాద్: ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసమని మొయినాబాద్ ఎస్‌ఐ ముజఫర్ అలీ అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలో మహ్మద్ ఫెరోజ్, మహ్మద్ ఇమ్రోజ్, మహ్మద్ అఫ్రోజ్ శుక్రవారం రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రజాక్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ మహాజన సభ



సమావేశంలో మాట్లాడుతున్న బక్కన్నయాదవ్

షాద్‌నగర్: రైతులు, వ్యాపారులకు రుణాలను అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా మార్చడమే ప్రాథమిక సహకార సంఘం ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో బక్కన్నయాదవ్ ఆధ్వర్యంలో మహాజనసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రుణాలతో పాటుగా వ్యవసాయేతర రుణాలను విస్తరించామన్నారు. మూడేళ్లలో రూ.3 కోట్ల వ్యాపారం ఉండగా.. ప్రస్తుతం రూ.15కోట్లకు విస్తరించిందన్నారు. ఏడాది కాలంలో 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గోదాములను నిర్మించామని చెప్పారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ పాండురంగారెడ్డి, డైరెక్టర్లు బాబునాయక్, శ్రీనివాసులు, శివరాజ్‌గౌడ్, మల్లయ్య, చెన్నకేశవులు, ఉమాదేవి, మణెమ్మ, జగదీశ్వర్, సంఘం సీఈఓ రఘునందన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో ప్రతిభ వెలికితీత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

షాబాద్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతో దోహదపడతాయని వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ కె.సురేఖ, హైతాబాద్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వసంత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హైతాబాద్ పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి తిమ్మారెడ్డిగూడ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. రెండో బహుమతి ఊరేళ్లకు ఇచ్చారు. కార్యక్రమలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

ఆర్‌వైవీఎస్ వినియోగించుకోండి

మొయినాబాద్‌రూరల్: నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వినియోగించుకోవాలని యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరీక్ష కేంద్రాల్లో సిబ్బంది మార్పిడి

కొందుర్గు: పదో తరగతి పరీక్షలకు సంబంధించి కొందుర్గులో చీఫ్ సూపరింటెండెంట్లతో సహా పలువురు సిబ్బందిని మార్చారు. కొందుర్గు ఏ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న గోపీనాథ్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ కృష్ణల స్థానంలో బూర్గుల హెచ్‌ఎం రవికుమార్, సురేందర్‌ను నియమించారు. ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహిస్తున్న నాజర్ అలీ, మంజుల, ప్రేమ్‌సాగర్‌లను తప్పించారు. కొందుర్గు 'బి' సెంటర్‌లో నాగేష్‌ను తొలగించి ఆయన స్థానంలో సుకేందర్‌రెడ్డిని నియమించారు. సొంత పాఠశాలలో పరీక్ష విధులు చేయడం సరికాదనే ఆరోపణతో ఉన్నతాధికారులు మార్చినట్లు సమాచారం.